సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 16 మార్చి 2025 పేజీలు 8



రంజాన్ వేళలు
ఇఫ్తార్
సా. 6:23 (ఆదివారం)
సెహరీ
ఉ. 4:56 (సోమవారం)



స్వచ్ఛ సుందరపల్లి
## రాష్ట్రానికే ఆదర్శం
2



బెజవాడలో మళ్లీ బుసలు కొడుతున్న
# కాల్ నాగులు

- పేద, మధ్య తరగతి వారే టార్గెట్‌గా కాల్ మనీ వ్యాపారం
- రూ.లక్షకి 15 వేల దాకా వడ్డీ వసూల్
- చిరు వ్యాపారులకు రోజుగిరి పేరుతో చుక్కలు చూపెడుతున్న ఫైనాన్స్ వ్యాపారులు
- అప్పులు తీర్చలేక రోడ్డున పడుతున్న బాధితులు

2 లో

మనిషి చేసే చిన్న తప్పు..
# మనుగడకే పెద్ద ముప్పు

- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా సంకల్పించుకుందాం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞలో ప్రతి పదాన్ని సరైన విధంగా అర్థం చేసుకొని ముందుకు కదులుదాం
- భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్‌ఏ), జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి, కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



ఎన్టీఆర్ జిల్లా/ఇబ్రహీంపట్నం, మార్చి 15, మేజర్ న్యూస్ : మనిషి చేసే చిన్న తప్పు.. తన మనుగడకే పెద్ద ముప్పు అని.. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్‌ను వినియోగించకుండా మనం చేసే మిగతా 7లో...

ప్రజల పోస్టు కార్డు ఉద్యమంతోనే..
## గుడివాడ - కంకిపాడు రోడ్డుకు మోక్షం



వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)



ప్రజల పోస్టు కార్డు ఉద్యమంతోనే..

## గుడివాడ - కంకిపాడు రోడ్డుకు మోక్షం

**ఏ రాజకీయ వ్యాపారుల ప్రభుత్వం వలన కాదని బీబీడీ ప్రకటన**

**ఆర్అండ్బీ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చిన గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కృతజ్ఞతలు**

**ప్రజాప్రతినిధి ఈ రోడ్డు గురించి అసెంబ్లీలో గళం విప్పేటంత పోస్ట్ కార్డు ఉద్యమం ప్రభావమని ప్రకటన : భవిష్యత్ భద్రతా దళం**

**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రజల పోస్టు కార్డు ఉద్యమంతోనే గుడివాడ – కంకిపాడు రోడ్డుకు మోక్షం లభించిందని భవిష్యత్ భద్రతా దళం వ్యవస్థాపక అధ్యక్షులు వై వీ మురళీ కృష్ణ పేర్కొన్నారు. ప్రజల పోస్టు కార్డు ఉద్యమంతో హైకోర్టు స్పందించి ఆదేశాలు ఇవ్వడంతో దశాబ్దం తర్వాత కంకిపాడు – గుడివాడ రోడ్డుకు మోక్షం లభించడంతో ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ రాజకీయ వ్యాపారుల ప్రభుత్వం వలన ఈ రోడ్డుకు మోక్షం రాలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరైనా సక్రమంగా పనులు జరగలేదన్నారు. దీంతో తమ సంస్థ ఈ విషయంపై హై కోర్టులో పిల్ వేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి విచారణ కూడా నిలిచిపోవడంతో గత 2నెలల క్రితం ప్రజల సహకారంతో పోస్టు కార్డు ఉద్యమం మొదలెట్టి వేల పోస్టు కార్డులను గౌరవ న్యాయమూర్తి వారికి పంపడం జరిగిందన్నారు. స్పందించిన న్యాయమూర్తి వర్యులు ఆర్అండ్బీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలలో వచ్చిన ఈ చైతన్యం చూసి ప్రజాప్రతినిధి అప్రమత్తమై అసెంబ్లీలో ఈ రోడ్డు గురించి ప్రస్తావించడం కూడా జరిగిందన్నారు. ఇది ప్రజాపోస్టు కార్డు ఉద్యమ విజయమని ఆయన మరోమారు స్పష్టం చేసారు. ప్రజా స్వామ్యంలో ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా వుండాలని, రాజకీయ వ్యాపారులు తమ గెలుపు కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పట్టించుకోక పోతే ప్రజలు ప్రశ్నించి ఉద్యమాలు చెయ్యాలన్నారు. అప్పుడే వాళ్ళు అప్రమత్తంగా వుండి ప్రజలకి ఇచ్చిన వాగ్దానాలు పట్ల జాగ్రత్తగా వుంటారని చెప్పారు. గుడివాడ – కంకిపాడు రోడ్డు బాగు పడటానికి ప్రజలను చైతన్య పరిచి వారి దగ్గర సంతకాలు సేకరణ చేసి, పోస్టు కార్డు ఉద్యమం ద్వారా ప్రధాన న్యాయమూర్తికి పోస్టు కార్డులు వ్రాయించిన భవిష్యత్ భద్రతా దళం సభ్యులు ఎండీ.తాహైర్ భాష, ఎం.దుర్గారావు, జి.పూర్ణచంద్ర రావు, షేక్ మస్తాన్, కోరం రాజు, షేక్ సలీం, బుల్లి స్వామి, కిరణ్ కుమార్ గార్లకు, పోస్ట్ కార్డుల ఉద్యమంలో పాల్గొన్న ప్రజలకు భవిష్యత్ భద్రతా దళం తరుపున అభినందనలు తెలియ చేశారు. ఈ ఉద్యమానికి మద్దతు తెలిపిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ మిత్రులకి వై.వి.మురళీ కృష్ణ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవాడ నగర బీసీ ఐక్యవేదిక నూతన కమిటి ఎన్నిక

**విజయవాడ మేజర్ న్యూస్ :** బీసీ ఐక్యవేదిక విజయవాడ నగర కమిటీని నూతన అధ్యక్షులు పి.వి.ఎల్.ఎన్. రాజు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటి ప్రమాణ స్వీకారం త్వరలో విజయ వాడ నగరంలో జరుగుతుందని, నగరంలో విస్తరించియున్న మరికొన్ని బీసీ సామాజిక వర్గాల వారిని కూడ ప్రాతినిధ్యం కల్పిస్తూ త్వరలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరుపుతామని తెలియజేస్తూ, నగరంలోని బీసీ కులస్తులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను ఈ కమిటి పరిష్కరి స్తుందని అవసరమైతే పలు కీలక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తుందని రాజు తెలియజేశారు.

**విజయవాడ నగర బీసీ ఐక్యవేదిక నూతన కమిటి**

అధ్యక్షులుగా పి.వి.ఎల్.ఎన్ రాజు (అబ్బు), రిటైర్డ్ ఎసిటివో, (ముదిరాజ్, తెనుగోళ్లు), సహాధ్యక్షులు పీతా ఈశ్వర ప్రసాద్, మత్సకార కన్వీనర్, ఉమ్మ డికృష్ణా జిల్లా, పటమట (అగ్నికులక్షత్రియ), ఉపాధ్యక్షులు దొడ్ల లక్షణరావు, న్యాయవాది (యాదవ), వీరంకి గోకర్ణేశ్వరరావు, వ్యాపారవేత్త, (గౌడ), ప్రధాన కార్యదర్శి డేరంగుల వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, (వడియరాజులు), ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ బాజి, వ్యాపారం(దూదేకుల), శీరం వెంకటరావు, ఉపాధ్యక్షులు, నగరాల సంఘం, (నగరాలు), సహాయకార్యదర్శి కొండయిగుంట రాము (రజక), గుర్రం ఏడుకొండలు, రిటైర్డ్ వి.ఎమ్.సి., (ఉప్పర), కోశాధికారి రిమ్మనపూడి బ్రహ్మేశ్వరరావు, కాంట్రాక్టర్, (నాయీబ్రాహ్మణ) ప్రకటించిన నూతన నగర బీసీ ఐక్యవేదిక నాయకులు విజయవాడ నగర కమిటీలో ప్రకటించని ఇతర ముఖ్య బీసీ సామాజిక వర్గాలను కమిటి దృష్టికి తీసుకురావలసినదిగా కోరారు.

# బెజవాడలో మళ్లీ బుసలు కొడుతున్న కాల్ నాగులు

**పేద, మధ్య తరగతి వారే టార్గెట్‌గా కాల్ మనీ వ్యాపారం**

**రూ.లక్షకి 15 వేల దాకా వడ్డీ వసూల్**

**చిరు వ్యాపారులకు రోజుగిరి పేరుతో చుక్కలు చూపెడుతున్న ఫైనాన్స్ వ్యాపారులు**

**అప్పులు తీర్చలేక రోడ్డున పడుతున్న బాధితులు**



**విజయవాడ క్రైం, మార్చి 15, మేజర్ న్యూస్:** బెజవాడలో కాల్ మనీ మళ్లీ పురుడుపోసుకుంటుంది. కాల్ నాగుల ధన దాహాన్ని తీర్చలేక చిన్న, పేద, మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి... కూలీ నాలీ చేసుకొనే వారు అత్యధిక వడ్డీలతో ఊళ్లు వదిలి వెళ్లిపోతున్నారు. రోజుగిరి, వారం చీటీ లు, నెల వడ్డీలతో బెజవాడలో అరాచకం పాత రోజులను తలపిస్తుంది... బెజ వాడలో కాల్ మనీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలులా కొనసా గుతుంది. కొందరు రాజకీయ నాయకుల అండదండలతో మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ బరి తెగిస్తున్నారు. డబ్బులు ఆలస్యమైతే ఇంటికి వెళ్లి మరీ దౌర్జన్యాలకు దిగుతున్నారు.

సాధారణంగా కాల్‌మనీ వ్యాపారుల సంఖ్య అంతకంతకు పెరిగి పోతుంది. ఎటువంటి కష్టం చేయకుండానే సాయంత్రానికి డబ్బులు వచ్చి పడుతుంటే ఎవరు వదులుకుంటారు. అందుకే తెల్ల చొక్క వేసుకున్న ప్రతి ఒక్కడు వడ్డీ వ్యాపారం సందుకొకరు మొదలు పెట్టేస్తున్నారు. వీరి టార్గెట్ కూ డా చిరు వ్యాపారులే ఉదయం పది వేలకు వెయ్యి రూపాయలు కట్ చేసుకొని తొమ్మిది వేలు ఇస్తారు సాయంత్రానికి మరళా వ్యాపారం పూర్తి వెయ్యి కలుపు కొని పది వేలు ఇచ్చేయాలి. అంటే వడ్డీ వ్యాపారికి ఒక చిరు వ్యాపారి నుంచి రోజుకు వెయ్యి లాభం అలా రోజుకు పది మందిని ఎంచుకొని పది వేలు సంపాదించేస్తారు. ప్రధానంగా రైతు బాజర్‌లు, ఫిష్ మార్కెట్‌లు, చిన్న చిన్న చిరు వ్యాపారాలు చేసుకొనే వారు హాకర్లే వీరి టార్గెట్... వారి వద్దకు వెళ్లి నేరుగా డబ్బు ఆశ చూపి మరీ కాల్ మనీ దందా కొనసాగిస్తుంటారు. అయితే ఇది చిన్న పాటి దందానే ...

కాల్‌మనీలో మధ్య తరగతి వారికి వారి అవసరాల రీత్యా డబ్బు ఎరవేస్తుంటారు. స్కూలు ఫీజులు కావచ్చు ఇంటి అవసరాల నిమిత్తం అత్యధిక మంది కాల్‌మనీ వ్యాపారులను ఆశ్రయించి వారి చేతిలో మోసపోతుంటారు. సాధారణంగా బెజవాడలో చాల వరకు వడ్డీలు తిప్పేవారిలో ప్రభుత్వ ఉద్యో గులు, వ్యాపారస్తులు అత్యధిక మంది ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. కొం తమంది సిబ్బందిని పెట్టుకొని ప్రతి రోజు వారితో డబ్బులు వసూళ్లు చేస్తున్నా రన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు అయి ఉండి కూడా అత్యధిక వడ్డీలు వసూలు చేస్తుండడంపై పెదవి విరుస్తు న్నారు బాధితులు. వసూలు చేసే వడ్డీలు కూడా వంద రూపాయలకు పది రూపాయలు అంటే వీరి వ్యాపారం ఏ మేర ఉందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు మిగతా వ్యాపారులు వడ్డీ వ్యాపారంలోకి దిగిపోతున్నారు. వారికి వచ్చే దాంతో పోలిస్తే మనషుల నుంచి రక్తం మాదిరి జలగల్లా డబ్బులు లాక్కోక్కొవచ్చనే ఉద్దేశ్యంతో పుట్టుకొస్తున్నారు. ఇదిలా ఉంటే డబ్బులు అప్పులు ఇవ్వడం కట్టకపోతే ఇళ్ల మీద పడి దోచేయడం షురూ చేస్తున్నారు. సమయం అడిగినా కూడా అసభ్యంగామాట్లాడడం ఇవన్నీ ఈ మధ్యన ప్రధాన వీధులలో చోటు చేసుకుంటున్నాయి. డబ్బులు అందినప్పుడు ఇస్తామన్న వదిలే ప్రసక్తే లేదంటూ కాల్ మనీ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. అవమాన భారంతో ఇళ్లను వదిలి రాత్రికి రాత్రి మాయం అవ్వాల్సిన పరిస్థితి దాపురిస్తుంది బాధితులది.

ఇటీవల కాల్‌మనీ వ్యాపారం బెజవాడను కుదిపేసింది. మధ్యలో కొంత బ్రేక్ అయినట్టు కనిపించినా తాజాగా కాల్ మనీ వ్యాపారం జబ్బలు చరుస్తోంది. అప్పులు ఇవ్వకుంటే దౌర్జన్యాలకు దిగడంతోనే కాకుండా అసభ్యక రంగా అవమానిస్తున్నారంటు బాధితులు ఆరోపిస్తున్నారు. వీధుల్లో, ప్రధాన ఏరియాల్లో కొంత మంది చోటా మోటా నాయకులను అక్కున చేర్చుకొని బాధితుల వద్దకు పంపడం బెదిరించడం పరిపాటిగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు పోలీసులు పోలీస్ స్టేషన్‌లలో కాల్ మనీ కేసులు సెటిల్ చేస్తున్న బాధితులకు న్యాయం జరగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కాల్‌మనీ ఒక్క వీధిలోనూ పలానా ఏరియాల్లోనా లేదు బెజవాడ మొత్తం పాకేసింది.

**పోలీస్ కమిషనర్ చర్యల కోసం ఎదురుచూస్తోన్న బాధితులు**

ప్రతి పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లోనూ వడ్డీ వ్యాపారుల వేదింపులు తాళలేక పోలీ సులను ఆశ్రయిస్తూనే ఉన్నారు. అయితే ఈ విషయాన్ని పై అధికారులకు చేర కుండా ఈ కాల్ మనీ కాల నాగులు మేనేజ్ చేస్తున్నట్లు తెలియవస్తోంది.. జిల్లా పోలీస్ కమిషనరేట్‌ను అత్యంత శక్తివంతంగా, అత్యాధునికంగా తీర్చిదిద్దుతున్న పోలీస్ కమిషనర్‌కు ఈ విషయాన్ని తెలియజేయాలని బాధితులు పరితపిస్తు న్నారు. సీపీ మాత్రమే వీరిని అడ్డుకోగలరని ధృడ విశ్వాసంతో కాల్‌మనీ బాధితులు ఎదురుచూస్తున్నారు.

# స్వచ్ఛ సుందరపల్లి రాష్ట్రానికే ఆదర్శం

**ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి చెత్తను తగ్గించండి**

**చల్లపల్లిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పరిశుభ్రతలో స్వచ్ఛ సుందరపల్లి రాష్ట్రానికే ఆదర్శం గా నిలిచిందని, దీన్ని జిల్లాలోని ప్రతి పంచాయతీ స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా శనివారం చల్లపల్లి మండలం, చల్లపల్లి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం, పట్టణ ప్రధాన సెంటర్లో జిల్లా కలెక్టర్ చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. వేరువేరుగా తడి పొడి చెత్త సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. సూర్యుడు ఉదయించక మునుపే చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వచ్ఛ సుందరపల్లి కార్యకర్తలతో కలిసి పట్టణ పరిశుభ్రతకు పిలుపునిచ్చారు. పట్టణంలోని షాబుల్ బజారులో పర్యటించి ప్రజల నుంచి వేరువేరుగా సేకరిస్తున్న తడి పొడి చెత్తను పరిశీ లించారు. అనంతరం ఆయన పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా స్వచ్ఛ సుందరపల్లి కార్యక్రమం ద్వారా వందల మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా ప్రతిరోజూ ఉదయం కొంత సమయాన్ని కేటాయించి చల్లపల్లి పట్టణాన్ని నిత్యం శుభ్రం చేసుకుంటూ రాష్ట్రంలో అందరికీ ఆదర్శంగా నిలిచారని, అదేవిధంగా ఈ పంచాయతీలో తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించే పద్ధతి సక్రమంగా జరుగుతోందని అభినందించారు. 80 శాతానికి పైగా ప్రజలు తడి పొడి చెత్తను వేరువేరుగా అందిస్తూ, అదే చెత్తను కంపోస్టు ఎరువుగా మారుస్తున్నా రని, డంపింగ్ యార్డును సుందరంగా తీర్చిదిద్దారని కితాబిచ్చారు. ఇది జిల్లా లోని అన్ని పంచాయితీలకు స్ఫూర్తిదాయకమని, దీన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛంగా, సుందరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని, గత రెండు నెలలుగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. గత నెల తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించడం అనే నేపథ్యం (థీమ్) తో కార్యక్రమం కొనసాగించామని, అయితే, ఈ నెల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంతో పని చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వినియోగంలో ప్రధా నంగా క్యారీ బ్యాగుల వాడకం పెద్ద సమస్యగా మారిందని, దాని స్థానంలో గుడ్డ సంచులు ఉపయోగించి ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపుని చ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారా పెద్ద మొత్తంలో పోగయ్యే చెత్తను చాలావరకు తగ్గించవచ్చని, దానికి ప్రజల ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. క్యారీ బ్యాగుల వినియోగాన్ని తగ్గించి, మార్కెట్ లేదా షాపులకు వెళ్లేటప్పుడు ఇంటి నుంచి గుడ్డ సంచులను తీసుకువెళ్లి ఉపయోగించాలని ఆయన కోరారు. షాపుల యజమానులు కూడా క్యారీ బ్యాగులను కాకుండా క్లాత్ లేదా పేపర్ బ్యాగులను మాత్రమే ఇవ్వాలని సూచించారు. రానున్న రోజుల్లో చల్లపల్లిలో క్యారీ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి పేరుకుపోయే చెత్తను తగ్గించాల న్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నంలో ప్రజలందరూ తమ సహకారాన్ని అందించి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి పి మాధవేం ద్రరావు, ఎంపీడీ వో ఏవీ రమణ, స్వచ్ఛ సుంద రపల్లి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ నియోజకవర్గంలో అవినీతికి తావులేని పాలన

### ఆధారాలతో నిరూపిస్తే ఎంతటి వారి పైనైనా చర్యలు తీసుకుంటా: ఎమ్మెల్యే వెనిగండ్ల

### గుడివాడ పట్టణ, రూరల్ పార్టీ నేతల సమావేశంలో ఎమ్మెల్యే

**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గంలో అవినీతికి తావులేదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో గుడివాడ టౌన్, మండల పార్టీ నేతలతో ఎమ్మెల్యే శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధారాలతో నిరూపిస్తే ఎంతటి వారి పైనైనా చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధికి ఎన్నెన్నో ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబు సహకారంతో గుడివాడకు నిధులు తెస్తున్నట్టు చెప్పారు. కంకిపాడు రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులే జరుగుతున్నాయని, కూటమి ప్రభుత్వం శాశ్వత చర్యలు తీసుకుంటుందన్నారు. తనతో సహా పార్టీలో ఉన్న అందరూ తెలుగుదేశం కార్యకర్తలేనని, అంతర్గత విషయాలను స్వయంగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సోషల్ మీడియాలో అనవసర పోస్టులు పెడితే సీరియస్ గా పరిగణిస్తామని, గుడివాడ పేరును చెడగొట్టేలా అసత్య వదంతులు వ్యాప్తి చేస్తే సహించేది లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9నెలల్లో ఏ ఒక్కరికైనైనా అన్యాయం జరిగిందా అని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేయడానికే తాను వచ్చానని, సంపాదించుకోవడానికి కానే కాదని గుండెల మీద చెయ్యి వేసి చెప్పగలనన్నారు. నిజాయితీగా ఉంటూనే పార్టీ శ్రేణులను బలోపేతం చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. రోడ్ల అభివృద్ధికి మంజూరైన 10కోట్లతో త్వరలో పనులు ప్రారంభమౌతాయన్నారు. అభివృద్ధి చేయడమే కాక, గత ప్రభుత్వం గాలికి వదిలేసిన అనేక పనులను గాడిలో పెట్టి ముందుకు తీసుకెళుతున్నట్టు



చెప్పారు. అనేక ఏళ్లుగా పట్టించుకోని పాత త్రాగునీటి చెరువు మరమ్మత్తులు పూర్తి అయ్యాయన్నారు. త్వరలో అందుబాటులోకి వస్తుందన్నారు. గుడివాడలో టిడిపి అఖండ విజయానికి అందరూ కష్టపడ్డారని, వర్గాల పేరుతో అనవసర రాద్ధాంతం చేయొద్దన్నారు. గుడివాడ అనేది టిడిపికి గుండెకాయ లాంటిదని, ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత తప్పనిసరిగా ఉంటుందన్నారు. మంచి ఉంటే మైక్ లో చెప్పండి. చెడు ఉంటే నాతో చెప్పండని పిలుపిచ్చారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, పార్టీ నాయకులు పంద్రాజు సాంబయ్య, గుడివాడ టౌన్, రూరల్ మండల పరిధిలోని టిడిపి నాయకులు, అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### సదరన్ రీ వెరిఫికేషన్ క్యాంప్‌లో శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట మార్చి 15 మేజర్ న్యూస్ :** పట్టణ ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న సదరన్ రీ వెరిఫికేషన్ క్యాంప్‌ను శనివారం స్థానిక ఎమ్మె ల్యే శ్రీరాం రాజగోపాల్ సందర్శించి రీ వెరిఫికేషన్ కి వచ్చినటువంటి వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని. వారికి కనీస అవసరాలు అయినటువంటి టెంట్, కుర్చీలు, మంచినీటి సౌకర్యం, అల్పాహారం లను ఏర్పాటు చేశారు. తానే స్వయంగా అల్పాహారాన్ని దివ్యాంగులు దగ్గరికి వెళ్లి అందజేశారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మైనేని రాధాకృష్ణ, కసుకుర్తి శ్రీనివాసరావు, కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, నకిరేకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు, మల్లెల కొండయ్య, వేదులాపురి సైదా, దువ్వల రామకృష్ణ, కాటగాని నరసింహారావు, చిలుకూరి వెంకటేశ్వర్లు,కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

**నందిగామ, మార్చి 15, మేజర్ న్యూస్ :** మండలం లోని అంబారుపేట గ్రామాల్లోని సత్యమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో ఆదివారం విజయవాడ కామినేని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే ఉచిత మెగా వైద్య శిబిరంలో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెటిక్ తోపాటు జిల్లా అందత్వ నివారణా సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి కంటి శుక్లములు ఉన్నవారికి ఉచితంగా శాస్త్ర చికిత్స నిర్వహించనున్నారు, ఈ వైద్య శిబిరంలో మూడువేల రూపాయల విలువ గలిగిన పలు రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు కామినేని హాస్పటల్ ప్రతినిధులు సిహెచ్ రామకృష్ణ తెలిపారు, ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




### బీసీ కమిటీ హాల్‌లో పిఎల్‌హెచ్‌ఐవి నెట్వర్క్ సమావేశం

**గన్నవరం, మార్చి 15, మేజర్ న్యూస్ :** శనివారం గన్నవరం బీసీ కమ్యూనిటీ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థల వారి సంయుక్త సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారి ఆధ్వర్యంలో గన్నవరం బీసీ కమిటీ హాల్‌లో పి ఎల్ హెచ్ఐవి నెట్వర్క్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఎల్‌హెచ్ఐవిలకు న్యూట్రిషన్ సపోర్ట్ చేశారు. వారు క్రమం తప్పకుండా ఏఆర్టీ మందులు వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ జిల్లా రిసోర్స్ పర్సన్ మౌనిక, మోనిటరింగ్ అండ్ ఎవల్యూషన్ శ్రీనివాసరావు, జ్యోతి, కవిత వీళ్ళందరికీ భోజన సదుపాయం కల్పించిన హెచ్ఐవి ప్రాజెక్ట్ కి సంబంధించిన కృష్ణ, సూపర్వైజర్ రాకేష్, లింక్ వర్కర్ సదా లక్ష్మీ, తోటి లింక్ వర్కర్లు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రతపై అవగాహనతోనే స్వచ్ఛ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల




**గుడివాడ, మేజర్ న్యూస్ :** ప్రజలందరూ కలసి సంకల్పిస్తేనే స్వచ్ఛగుడివాడ రూపకల్పన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. తొలుత మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది పార్కులో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా ప్రతిరోజు కొంతసమయం ప్లాస్టిక్ నివారిద్దామన్న నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. అవగాహన లేమితో కొందరు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం అలవాటుగా మారిందన్నారు. ప్రజలు పాత అలవాట్లను మార్చుకోని పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబశివరావు, మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

### మున్సిపల్ కో-ఆపరేటివ్ సొసైటీలో 5 కోట్ల అవినీతి



**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ మున్సిపల్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో 5కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆకుంభకోణంపై విచారణ జరిపించి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని సిపియం నాయకులు ఆర్సిపి రెడ్డి డిమాండ్ చేసారు. సీపీఎం కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేకు మున్సిపల్ సిబ్బంది ఫిర్యాదు చేయడం జరిగిందని వెంటనే ఎమ్మెల్యే స్పందించి కో-ఆపరేటివ్ డిఆర్ ద్వారా విచారణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే దృష్టి సారించాలన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీ షేర్ ధనం ఎంత ఉన్నదీ, సభ్యులు ఎంతమంది షేర్ ధనమెంత అనే విషయాలను, ఇన్ని కోట్ల రూపాయలు ఏవిధంగా అప్పు ఇచ్చారు అనే విషయాలను విచారించాలని వివరాలను బహిర్గతం చేయాలని ఆర్సిపిరెడ్డి కోరారు. గత రెండు దశాబ్దాల నుండి జరిగిన ఆడిట్ను ఎంక్లయిరీ చేసి పూర్తి విషయాలను బహిర్గత పరచాలని కార్మికులను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జరిగే కో-ఆపరేటివ్ ఆడిట్లో ఈ విషయాలు రాకపోవడానికి కారణం ఎవరనే విషయాన్ని కూడా తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పోలిశెట్టిపాడు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఎలా తీర్చిదిద్దాలో గ్రామ సర్పంచ్ బొల్లె పోగు చిట్టిబాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ఇళ్లల్లో చెత్తను రోడ్లమీద పడవేయకుండా ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త కు పంచాయతీ వారు ఇచ్చిన డబ్బాల లో వేయాలని వీధులను గ్రామాన్ని చెత్తరహిత గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల చాలా అనర్థాలు ఉన్నాయని సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను గ్రామంలో వాడకూడదని చెప్పారు. మన గ్రామాన్ని మన ఇళ్ళను ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటే అంత మంచి పేరు మన గ్రామానికీ వస్తుందని ప్రతి ఒక్కరు కూడా గ్రామ అభివృద్ధి తో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే దానిలో గ్రామస్తులు అధికారులతో పాటు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరబాబు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు వివోలు ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఘనంగా వైఎస్ఆర్సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ జన్మదిన వేడుకలు




**జగ్గయ్యపేట మార్చి 15 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ జన్మదిన సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినాష్ కి మన ప్రియతమ నాయకులు జగన్ మోహన్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించినప్పటి నుంచి జిల్లాలోని ప్రతి నియోజకవర్గ కార్యకర్తకి అందుబాటులో ఉంటున్నారని, పార్టీలో జిల్లాలోని అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయడానికి కార్యకర్తలకు, ఇటు క్యాడర్ కి తోడుగా అండగా నిలుస్తున్నారని, అలాంటి వ్యక్తి మరొకసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, జగ్గయ్యపేట మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నర్సింహారావు, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకర్రావు, జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్ జున్నీసా- పఠాన్ ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ డైరెక్టర్ నంబూరి రవి,రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు ధనముడి రాజేష్, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు జొన్నలగడ్డ కోమల సాయి, లాహోరీ బద్దు నాయక్, కన్నమాల శామ్యూల్, బలుసుపాడు సర్పంచ్ యడ్లపల్లి సూరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీలం ప్రభాకర్, తిరుమలగిరి దేవస్థాన డైరెక్టర్ దర్శి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ ను నివారిద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

### సర్పంచ్ వేల్పుల సునీత

**కంచికచర్ల మార్చి 15 మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ ను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని సర్పంచ్ వేల్పుల సునీత అన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈఓఆర్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, సింగల్ యూజర్ ప్లాస్టిక్కు నిర్మూలద్దాం అనే కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు, డి ప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచనలతో సింగల్ యూజర్ ప్లాస్టిక్లు నిర్మూలించి స్వచ్ఛత వైపు అడుగులు వేసేందుకు ప్రజల అవగాహన కల్పించుకోవాలన్నారు. సింగిల్ యూజర్ ప్లాస్టిక్‌ను వాడకూడదన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల ప్రజ లకు ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్‌ను శాశ్వతంగా నిషేధించేందుకు మన షాపింగ్‌ల కొరకు మన సొంత సంచుల నే వాడుకొని భావితరాల ఆరోగ్యం కాపాడుకుందామని సూ చించారు. గ్రామంలో ప్రజలు చెత్తను ఎక్కడపడితే వేయకుండా చెత్త సేకరిం చటానికి వచ్చిన ట్రాక్టర్లకు అందించాలని, స్వచ్ఛ కంచికచర్ల గ్రామానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి లక్ష్మి కుమారి, తహసిల్దార్ మానస, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎన్ అరుణ, పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర...స్వచ్ఛ దివస్... స్వచ్ఛ నందిగామ



**నందిగామ, మార్చి 15, మేజర్ న్యూస్:** పట్టణంలోని బాబు జగజ్జీవన్ రావు క మ్యూనిటీ హాల్‌లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ - స్వచ్ఛ నందిగామలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ప్లాస్టిక్ రహిత జీవన విధానంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, పర్యావరణహితమే ప్రధాన లక్ష్యంగా ప్లాస్టిక్ ముప్పు నుండి సమాజానికి విముక్తి కల్పిద్దామని మున్సిపల్ చైర్మన్ మండవ వరలక్ష్మి అన్నారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఎవరు వినియోగించ వద్దన్నారు. ఇది కూడా మైక్రో ప్లాస్టిక్ గా మారి భూగర్భ జలాలను కలుషితం చేస్తుందన్నారు ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ బారిన పడతారని అన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ - స్వచ్ఛ నంది గామ కార్యక్రమం ద్వారా అందరినీ చైతన్య పరుద్దామని, పచ్చదనం- పరి శుభ్రతతో నందిగామను అగ్రగామిగా నిలుపుదామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించిన కాకతీయ సంస్థల అధినేత కాపా రవీంద్ర ని,వేచన ఆర్గానిక్స్ అధినేత బాలకృష్ణ రెడ్డి ని, సాయి బాలాజీ హాస్పిటల్స్ అధినేత గాదం జయరాంని, కూరగాయ మార్కెట్లో చిరు వ్యాపారులు అయినటువంటి పాపట్ల అరుణని, ఎం జ్యోతి ని దుశ్శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీ ఓ బాల కృష్ణ, కమిషనర్ ఈవీ రమణ బాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, కూటమి నాయకులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పర్యటన



**నందిగామ, మార్చి 15, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఆరు గంటల నుండి నందిగామ పరిసర ప్రాంతాల్లో శివాలయం రోడ్, కూరగాయల మార్కెట్, రైతు పేట, సీఎం రోడ్, ప్రాంతాలలో పర్యటించి ప్లాస్టిక్ రహిత నందిగామ గా తీర్చిదిద్దే ఉద్దేశంతో అడుగులు వేస్తు నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి పర్యటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు వార్డు సచివాలయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, కూటమి నాయకులు తొర్లికొండ సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కేవలం ప్రజల సహకారంతోనే సాధ్యం



### రాయన భాగ్యలక్ష్మి, నగర మేయర్

### సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పూర్తి స్థాయిలో జరగాలి

### వీఎంసీ నగర కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కేవల ప్రజల సహకారంతోనే సాధ్యం అన్నారు విజయవాడ నగర పాలక సంస్థ మేయర్, రాయన భాగ్యలక్ష్మి. శనివారం ఉదయం వన్ టౌన్, పంజా సెంటర్‌లో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కమిషనర్ ధ్యానచంద్ర తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కేవలం ప్రజల సహకారంతోనే జరుగుతుందని, ఇప్పటి వరకే ప్రజల సహకారంతో భారతదేశంలోనే ఉత్తమ స్థానాలను స్వచ్ఛ సర్వేక్షన్ లో విజయవాడ నగరపాలక సంస్థ పొందిందని, ప్రత్యేకంగా కొండ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వాహన చేయటం ఎంతో కఠినమైన పరిస్థితిని, విజయవాడలో అటువంటి కొండ ప్రాంతాలు ఎక్కువగా ఉన్నప్పటికీ పారిశుద్ధ్య కార్మికులు నిత్యం అహర్నిశలు శ్రమిస్తూ విజయవాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి శ్రమ అభినందనీయమని అన్నారు. ప్రజలందరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, వస్తువులు కొనటానికి బయటకు వెళ్ళినప్పుడు వారి ప్రయాణంలో పర్యావరణహితమైన సంచులను భాగం చేసుకోవాలని తద్వారా మనం కాలుష్యాన్ని తగ్గించే దిశలో ప్రయాణిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించారని, ప్రజలందరూ దీనికి సహకరిస్తూ కేవలం గుడ్డ సంచులను, జూట్ సంచులను వాడాలని, 120 మైక్రోన్లకంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను పూర్తిస్థాయిలో నిలిపివేయాలని, అవి పర్యావరణాన్ని హాని కలిగిస్తాయని, భూమిలో కలవటానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని, దాని నివారించేందుకు పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం కొనటం అమ్మకం నిషేధం పూర్తి స్థాయిలో జరగాలని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను డ్రైన్లో పడేస్తున్నారని, అవి మురుగు పారుదలకు ఆటంకం కలిగిస్తున్నాయని, వర్షాకాలంలో నీరు రోడ్డుపైకి చేరి ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్నాయని, ప్రజలందరూ దీన్ని గ్రహించి, డ్రైన్ ల లో ప్లాస్టిక్ వ్యర్థాలను వెయ్యకుండా, సింగిల్ యూస్ ప్లాస్టిక్కు నిషేధించడమే కాకుండా పర్యావరణ హితమైన వస్తువులను వాడుతూ తమ వంతు సహాయాన్ని చేయాలని కోరారు. తదుపరి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు ఏమేమి ఉన్నాయి, ఎన్ని రకాలుగా ఉన్నాయి, వాటికి ప్రత్యామ్నాయాలు ఏమేమి ఉన్నాయి, ప్రజలు మలేరియా బారిన పడకుండా ఉండేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారు చేస్తున్న వివిధ కార్యక్రమాలు ఏంటి, వంటి విషయాలపై అవగాహన కల్పించిన స్టాల్ ను విచ్చేయటమే కాకుండా ప్రజలకు మొబైల్ వ్యాన్ ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వాన్ వద్ద అక్కడ పాల్గొన్న ప్రజలకు అవగాహన కల్పించారు. తదుపరి రాలి ద్వారా పంజా సెంటర్‌లో ఉన్న వ్యాపారస్తులకు ప్రజలకు సింగిల్ న్యూస్ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పించారు. అందులో భాగంగా నగర కమిషనర్ ధ్యానచంద్ర, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పూల వ్యాపారి వద్ద కెళ్లి, పూలుకొని పర్యావరణహితమైన సంచులు వేసుకొని ప్రజలు కూడా ఇలాగే పర్యావరణహితమైన వస్తువులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వచ్చిన వన్ ఎర్త్ వన్ లైఫ్ వారు పెట్టిన ప్రత్యేక స్టాల్ ను వీక్షించారు, ప్రజలు ఇంటి వద్దనే ఎరువులు తయారు చేసే విధానంలో వారు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అబ్దుల్ అకిబ్ అర్షద్, ఉమ్మిడి వెంకటేశ్వరరావు, బోయి సత్యబాబు, మరుపిళ్ళ రాజేష్, మహదేవ్ అప్పాజీరావు, అధికారులు అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, అసిస్టెంట్ ఎగ్జామినేటర్ ఆఫ్ అకౌంట్స్ సుబ్బారెడ్డి, వన్ ఎర్త్ వన్ లైఫ్ అడ్మిన్ లీలాకుమారి వారి బృందం, తదితర్లు పాల్గొన్నారు.

# పరిటాల గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



### సింగిల్ యూజ్ డ్ ప్లాస్టిక్ నిషేధించుదాం

### పర్యావరణాన్ని కాపాడుదాం..

**కంచికచర్ల మార్చి 15 మేజర్ న్యూస్ :** పరిటాల గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ గ్రామ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, నాయకులు, సచివాలయ,అంగన్వాడీ సిబ్బంది, వెలుగు ఏపిఎం,సీసీలు పంచాయతీ సిబ్బంది గ్రామస్తుల తో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో శుభ్రత పై ప్రజలకు అవగాహనా కల్పించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా అవసరమైన వారికీ ప్లాస్టిక్ బుట్టలు అందచేశారు. సైడ్ కాలువలు శుభ్రంగా ఉంచుకోవటం చెత్త కుండీలలో నిల్వ పేరుకుపోకుండా వెంటనే శుభ్రం చేయాలనీ పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి సుబ్రమణ్యం మాట్లాడుతూ గ్రామప్రజలు ప్లాస్టిక్,పాలిదిన్ బ్యాగ్ ల వాడకాన్ని ఆపి ప్రత్యామ్నాయ క్లాత్ బ్యాగ్ లు వాడాలని ప్రజలకు సూచించారు.

# ప్లాస్టిక్ నియంత్రిద్దాం... జ్యూట్‌ను వాడుదాం...

**పామర్రు, మార్చి 15 మేజర్ న్యూస్ :** మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండగలుగుతామని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన పామర్రు లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్ర వాతావరణంలో ఉన్నప్పుడే ఆరోగ్యకరంగా ఉంటారని తద్వారా భవిష్యత్ తరాలకు స్వర్ణాంధ్రప్రదేశ్ ను అందించగలుగుతామన్నారు. ప్రస్తుతం ప్రజలు వినియోగిస్తున్న ప్లాస్టిక్ ను పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం ఉందని, అప్పుడే స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కల సాకారం అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా తన వంతు సహకారం అందించి ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవడం ద్వారా స్వచ్ఛమైన గాలిని అలాగే స్వచ్ఛమైన నీటిని భావితరాలకు అందించిన వారం అవుతామని పేర్కొన్నారు. ముందుగా శ్రీ కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయన పామర్రు ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ వద్దు - జ్యూట్ ముద్దు అంటూ నినాదాలు చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోడ పత్రికలను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించి సెంటర్ లోని దుకాణాల యజమానులకు వాటిని అందించారు. అలాగే దుకాణ




యజమానులు కూడా ప్లాస్టిక్ కవర్ల నిషేధాన్ని పాటించాలని, జ్యూట్ బ్యాగులు లేదా గుడ్డలతో తయారు చేసిన సంచులను మాత్రమే వాడేలా వినియోగదారులను కూడా చైతన్య పరచాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మండల ప్రత్యేక అధికారి ఎం.ఫణిధూర్జటి, ఎండిఓ కె.జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ఎం.సలీం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఎండలు ఎక్కువగా ఉన్న తరుణంలో ఉదయం 11:30 గంటల తర్వాత మధ్యాహ్న సమయంలో విద్యార్థులతో పంచాయతీ కార్యదర్శి సలీం ర్యాలీని ఏర్పాటు చేయించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆయన తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే సాక్షిగా అధికారుల తీరుపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు

**ప్రోటోకాల్ ఖచ్చితంగా పాటించాలంటూ ఎమ్మెల్యే ఆదేశాలు**

**ప్రజాప్రతినిధులు అందరం కలిసికట్టుగా అభివృద్ధి పనులు చేపడుదాం**

**ఎమ్మెల్యే కుమార్ రాజా**






**పమిడిముక్కల మార్చి 15 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు అధికారుల తీరుపై విరుచుకుపడ్డారు. తమకు కనీస గౌరవ మర్యాదలు ఇవ్వడం లేదంటూ ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు ఎమ్మెల్యే సాక్షిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సప్రజ అధ్యక్షతన శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు తమకు గౌరవ వేతనం 9 నెలలుగా అందడం లేదని, అధికారుల సమాధానం నిర్లక్ష్యంగా ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పమిడిముక్కల ఎంపిటిసి సభ్యుడు జి వంశీ మాట్లాడుతూ గ్రామంలో అధికారికంగా ఏ కార్యక్రమం జరిగినా కనీసం గ్రామ కార్యదర్శి తనకు సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. అలాగే పంచాయతీ కార్యాలయం వద్ద జరిగే గ్రామ సభలకు సైతం ఆహ్వానించడం లేదని పేర్కొన్నారు. అలాగే మేడూరు గ్రామ సర్పంచ్ స్వర్ణలత మాట్లాడుతూ తమ కార్యదర్శి ఎప్పుడు అందుబాటులో ఉండరని, కనీసం ఫోన్ చేసినా సమాధానం ఇవ్వరని, దీంతో గ్రామంలో సమస్యలు పరిష్కరించేందుకు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు అవసరాల కోసం ఫోన్ చేసినా ఫోను ఎత్తి సమాధానం చెప్పరని, దీంతో తమ గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోతున్నాయని పేర్కొన్నారు. తమకు కార్యదర్శి ఇంచార్జిగా ఉన్నారని ఆయనను మార్చి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యేను కోరారు. ఐనపూరు ఎంపిటిసి సభ్యుడు వీర్ల ఆదిశేషు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల క్రితం తమ గ్రామంలో చేసిన పనులకు సంబంధించి ఎంబుక్ పోయిందని చెప్తున్నారని ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని పేర్కొన్నారు. అలాగే గతంలో చేసిన పనులకు సంబంధించి బిల్లు పెండింగ్లో ఉన్నాయని వాటిని చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఎండిఓ డి వెంకటేశ్వరరావు సమాధానం ఇస్తూ పోయిన ఎంబుకు సంబంధించి అప్పట్లో పనిచేసిన సిబ్బందిని విచారించామని అది కనిపించలేదని దీనిపై ప్రత్యేక విషయంపై ఆలోచిస్తున్నామన్నారు అలాగే గతంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై ఎండిఓ డి వెంకటేశ్వరరావు సమాధానం ఇస్తూ నగదు లభ్యతను బట్టి బిల్లులు ఒక్కొక్కటిగా చెల్లిస్తున్నామన్నారు. ఎంపీటీసీల గౌరవవేతనానికి సంబంధించి రెండు నెలల క్రితం మంజూరయ్యాయని, దీనిపై తాము బిల్లు పెట్టామని అవి రాగానే చెల్లిస్తామని సమాధానం ఇచ్చారు. కాగా గ్రామ కార్యదర్శులు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు, సహకరించని విషయంపై వర్ల కుమార్ రాజా అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ను తప్పనిసరిగా అధికారులు ఎవరైనా పాటించాల్సిందేనని, ఇప్పటినుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మరోసారి ఇటువంటి ఫిర్యాదు అందితే ఉన్నతాధికారులకు వారిపై ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి పరచుకుందామని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తమ గ్రామాల్లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను తనతో నేరుగా చర్చించవచ్చునని పేర్కొన్నారు. అందరం ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులమేనని, అందరం కలసికట్టుగా పని చేస్తేనే గ్రామాలను అభివృద్ధి చేయగలుగుతామనే విషయాన్ని ఎవరూ మర్చిపోవద్దని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యురాలు ఏనుగు వెంకట రమణ కుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య తదితరులతోపాటు ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనలోని వివిధ శాఖల పనితీరుపై ఎమ్మెల్యే కుమార్ రాజా సమీక్ష నిర్వహించారు.



## ఈ నెల 18న గన్నవరంలో జాబ్ మేళా

### జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ

**గన్నవరం, మార్చి 15, మేజర్ న్యూస్ :** నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను 18 న మంగళవారం గన్నవరం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ డి.కె. బాలాజీ, ఐఏఎస్ తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, బజాజ్ క్యాపిటల్, ఫ్లిప్కార్ట్, శ్రీ రామసాయి ఆఫీస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, ఏపీఎస్ఎస్ డి సి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి. నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి ఆకర్షణీయ వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఈ నెల 18 న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి,తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్లో తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, పాన్ సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 94940 05725 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.



## డప్పు కళాకారుల ధర్నాను జయప్రదం చేయండి

**జగ్గయ్యపేట మార్చి 15 మేజర్ న్యూస్ :** ఈనెల 18న విజయవాడ ధర్నా చౌక్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి డప్పు కళాకారుల సంఘం ధర్నాను డప్పు కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి ఎం కుటుంబరావు కోరారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట, అనుమంచిపల్లి గ్రామాలలో శనివారం డప్పు కళాకారుల సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ ఇటీవల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం డప్పు కళాకారుల పెన్షన్ లను తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తుందని, డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. డప్పు కళాకారులతో ఆరోగ్య సమస్యలు, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా 10 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, డప్పు కళాకారులకు ప్రభుత్వమే డప్పులు, గజ్జలు, డ్రెస్సులు ఇవ్వాలని, డప్పు కళాకారులకు బస్ ప్రయాణ సౌకర్యంలో రాయితీ కల్పించాలని, డప్పు కళాకారుల పెన్షన్ వయసు 40 సంవత్సరాలకు తగ్గించాలని, డప్పు కళాకారుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలో రాయితీ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి, పెనుగంచిప్రోలు జగ్గయ్యపేట మండలాల డప్పు కళాకారు సంఘం కార్యదర్శులు గుదేటి ఆదాం, కూచిపూడి చిట్టిబాబు, సిహెచ్ శ్రీనివాసరావు డప్పు కళాకారుల సంఘం సభ్యులు కూచిపూడి జయరాజు, తమలపాకుల పుల్లయ్య, ధారా వెంకటరత్నం, మాదుగుల చిన్నబ్రహ్మం, పాతకోటి గురవయ్య, యేసు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## గొట్టుముక్కలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్

**కంచికచర్ల మార్చి 15 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిఓ డి లక్ష్మీ కుమారి,ఈఓపిఆర్డి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ టి.రాజ్ కుమార్, ఉపసర్పంచ్ అమర్నాథ్ గ్రామ కార్యదర్శి సిహెచ్ వనిత, నాయకులు,సచివాలయ,అంగన్వాడీ,పంచాయతీ సిబ్బంది గ్రామస్తులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో శుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా అవసరమైన వారికీ ప్లాస్టిక్ బుట్టలు అందచేశారు. సైడ్ కాలువలు శుభ్రంగా ఉంచుకోవటం చెత్త కుండీలలో నిల్వ పేరుకుపోకుండా వెంటనే శుభ్రం చేయాలనీ పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి వనిత మాట్లాడుతూ గ్రామప్రజలు ప్లాస్టిక్,పాలిదిన్ బ్యాగ్ ల వాడకాన్ని ఆపి ప్రత్యామ్నాయ క్లాత్ బ్యాగ్ లు వాడాలని ప్రజలకు సూచించారు.

## ప్లాస్టిక్ వాడకంపై అవగాహన చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది



**జగ్గయ్యపేట మార్చి 15 మేజర్ న్యూస్ :** పట్టణంలో పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వాడకం వలన వాతావరణ కాలుష్యం గా మారుతుందని ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఒకసారి వాడి పడేసే ఈ ప్లాస్టిక్ కవర్లను వాడరాదని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడటం వలన అనేక కాలుష్య సమస్యలు వస్తున్నాయి అని అన్నారు. దీనిపై అవగాహన చేయాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం కూడా అడుగులు వేస్తుందని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్,ఎమ్మార్వో మనోహర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, కొరారు సత్యనారాయణ ప్రసాద్, మైనేనిరాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టె నాగరాజు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు,మల్లెల కొండయ్య, వేదులపురి సైదా, దువ్వల రామకృష్ణ, కాటగాని నరసింహారావు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పాలేటి, చిరుమామిళ్ల వారి వివాహ వేడుక



**నందిగామ, మార్చి 15, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీకరం కళ్యాణ మండపంలో ప్రముఖ కాంట్రాక్టర్ పాలేటి సతీష్ కుమార్తె వివాహ వేడుక శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలనాటి తెలుగు సాంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తూ తెలుగుతనం ఉట్టిపడేలా ఏర్పాట్లు ఘనంగా చేశారు. ఈ వివాహ వేడుకలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులు వంశీధర్, నవ్య శ్రీలను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్,మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు ఎలమంచిలి రవి, మొండితోక జగన్మోహన్రావు, కాంగ్రెస్ నాయకులు సుంకర పద్మశ్రీ, టిడిపి రాష్ట్ర నాయకులు గన్నే ప్రసాదు,జగ్గయ్యపేట వైసిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, వివిధ హోదాలో ఉన్న రాజకీయ పార్టీల నాయకులు,పట్టణ ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దొండపాడు వెల్ఫేర్ అసిస్టెంట్ రైలు కిందపడి ఆత్మహత్య



**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామ సచివాలయంలో ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న గంటా శ్రీనివాసరావు శుక్రవారం మల్లాయపాలెం రైల్వే ట్రాక్ మీద రైలుకి ఎదురుగా వెళ్ళి ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనా స్థలంలోనే అతడు మరణించారు. ఆత్మహత్యకు గల కారణాలు వివరాలు తెలియాల్సి ఉందని రైల్వే పోలీసులు తెలిపారు. ఈ విషయమై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సింగిల్-యూస్ ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ఎంపీ, ఎమ్మెల్యేకు వినతి




**పెడన, మేజర్ న్యూస్ :** పర్యావరణానికి హాని కలిగించే సింగిల్-యూస్ ప్లాస్టిక్ కవర్లు, కప్పులను నిర్మూలించాలంటూ పెడన పట్టణానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజినీర్ యర్ర సుబ్రహ్మణ్యేశ్వరరావు (చిన్న) మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్లకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేను కలిసి ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ, సింగిల్-యూస్ ప్లాస్టిక్ మన నిత్యజీవితంలో భాగమైపోయింది. దీని ప్రభావం భవిష్యత్ తరాలకు పెనుముప్పుగా మారుతుంది. ప్రభుత్వం దీని నిర్మూలన కోసం కఠిన చర్యలు చేపట్టాలి అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ కవర్లు, కప్పుల వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంపీ, ఎమ్మెల్యే ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఉప్పాలకు కృతజ్ఞతలు తెలిపిన గూడూరు వైసీపీ నేతలు



**పెడన, మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీల ఏర్పాటులో గూడూరు మండల నాయకులకు ప్రాధాన్యత నిచ్చి పదవులు కేటాయించినందుకు వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పల రమేష్ (రాము) కు గూడూరు మండల వైసిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, తమకు ఈ అవకాశం ఇచ్చినందుకు పార్టీకి అంకితభావంతో పనిచేస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాంతంలో పార్టీ మరింతగా బలపడేలా కార్యకర్తలను చైతన్యవంతులను చేస్తామని తెలిపారు. ఇంచార్జ్ ఉప్పల రాము మాట్లాడుతూ, మండల కమిటీల ద్వారా స్థానిక నేతలకు మరింత అవకాశం లభించిందని, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో గూడూరు మండలానికి చెందిన పలువురు వైసీపీ నేతలు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు. పార్టీకి మద్దతుగా మరిన్ని కార్యాచరణలు చేపట్టాలని ఈ సమావేశంలో చర్చించారు.

## విద్యార్థినులకు వాటర్ బాటిళ్లు పంపిణీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతి పురస్కరించుకుని డా. బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం, మాల యువసేన ఆధ్వర్యములో 10వ తరగతి విద్యార్థినులకు వాటర్ బాటిళ్లు, పెన్నులు, పౌచ్ లు పంపిణీ చేశారు. శనివారం స్థానిక ఆర్ సి ఎం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొలుత మాన్యశ్రీ కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి సౌదాడ బాలాజీ,డా బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి విజయ్, మాల యువసేన నాయకులు గుంటూరు మహేష్,జవ్వాది రాజా, మద్దాల నరసింహ, విన్ వాలంటరీ ఆర్గనైజేషన్ నిర్వాహకులు పోతరాజు రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశానవాటిక అభివృద్ధికి తప్పక నిధులు కేటాయిస్తా




**పెడన, మేజర్ న్యూస్ :** పెడన పట్టణంలోని హిందూ స్మశానవాటిక అభివృద్ధిపై శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ మేరకు హిందూ స్మశానవాటిక పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి, స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హిందూ స్మశానవాటిక పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించారు. కమిటీ సభ్యులు స్మశానవాటిక సమస్యలపై ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచార సమయంలోనే ఈ సమస్యను మా దృష్టికి తీసుకువచ్చారు. అప్పట్లో స్మశానవాటిక అభివృద్ధికి హామీ ఇచ్చాం. కూటమి ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది. త్వరలోనే అభివృద్ధి చర్యలు చేపడతాం అని హామీ ఇచ్చారు. అనంతరం మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి మాట్లాడుతూ, స్మశానవాటిక సమస్యను వెంటనే పరిశీలిస్తాం,స్థానిక శాసనసభ్యులతో కలిసి పరిశీలన జరిపి, కార్పొరేట్ సామాజిక బాధ్యత ( సి. ఎస్. ఆర్ ) నిధుల ద్వారా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. తదుపరి స్మశాన వాటిక ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు. ఈ ఎగ్జిబిషన్లో ఎంపీ, ఎమ్మెల్యేకి స్థానిక నాయకులు బొడ్డు వివరించారు. ఈ సమావేశంలో హిందూ స్మశానవాటిక పరిరక్షణ కమిటీ సభ్యులు, టీడీపీ నేతలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## గడ్డిపాటికి ఎంపీ బాలసౌరి పరామర్శ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త గడ్డిపాటి శ్రీనివాసరావును బందరు ఎంపీ వల్లభనేని బాలసౌరి పరామర్శించారు. శ్రీనివాసరావు అత్త గుండపనేని పుష్పావతి ఇటీవల మృతి చెందగా శనివారం సాయంత్రం రామానగరం వచ్చిన ఎంపీ..గడ్డిపాటి దంపతులను పలకరించారు. రామానగరం వచ్చిన ఎంపీని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అల్లుడు శీలం అశ్వినీకుమార్, టీడీపీ నేతలు ముమ్మనేని నాని, తుమ్మల చౌదరిబాబు, రావి నాగేశ్వరరావు, కోనేరు బలరాం, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, పిఎస్వీ.సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా కలిశారు.

## గుడ్లవల్లేరు ఫార్మసీ విద్యార్థుల క్రీడా సాంస్కృతిక విజయం




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మార్చి 12, 13వ తేదీలలో కెవిఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల నిర్వహించిన జాతీయ ఎస్సీఓపిఎస్ యుటోరియా – 2025 సాంస్కృతిక, క్రీడా పోటీలలో గుడ్లవల్లేరు వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. క్యారమ్స్ పోటీలలో బీఫార్మసీ మూడవ సంవత్సరం చదువుతున్న ఎన్ జయశ్రీ, వి భావన రన్నర్లుగా నిలిచారు. డ్యూయెట్ డాన్స్ పోటీలలో బీఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న జె కాంక్ష, పి తన్మయి విజేతలుగా నిలిచారు. మీమ్స్ పోటీలో బీఫార్మసీ 2వ సంవత్సరం చదువుతున్న ఎస్కే బాజీమా రెండవ స్థానం గెలుచుకుంది. స్పాట్ ఫోటోగ్రఫీలో బీఫార్మసీ రెండవ సంవత్సరం చదువుతున్న బి భార్గవరాం రన్నర్గా నిలిచారు. విజయం సాధించిన విద్యార్థులు ప్రశంసా పత్రం మెమెంటుతో పాటు నాలుగు వేల రూపాయల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ పి రవిష, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకృష్ణ, బి సత్య శ్రీ,, టి శ్రావణి, వి ఎల్ వినోద్ కుమార్, డాక్టర్ ఏ సాయిధాత్రి, కె పరిమళ, డాక్టర్ వి రజని తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ పి బాలకృష్ణ, సాంస్కృతిక కమిటీ ఇంచార్జ్ డాక్టర్ వి రజనికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## సబ్ జైల్ ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించిన సబ్ జైలర్ పిల్లా రమేష్




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జైళ్ళ శాఖ ఆదేశానుసారం స్థానిక స్పెషల్ సబ్ జైల్లో సూపరింటెండెంట్ పిల్లా రమేష్ ముద్దాయిలతో జైలు ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య కార్యక్రమం అనంతరం ముద్దాయిలతో స్వచ్ఛత ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జైలర్ బొత్స అప్పారావు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమం




**మొవ్వ (మార్చి 15) మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమం మండల కేంద్రమైన మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం నిర్వహించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులు సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పై ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే ప్రమాదాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. మాధవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ఆర్ మంజుల పలువురు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మాన్యశ్రీ కాన్షిరాం చేసిన సేవలు ఆదర్శనీయమని బీఎస్పీ అవనిగడ్డ నియోజకవర్గ ఇంచార్జి గుంటూరు నాగేశ్వరరావు అన్నారు. ఘంటసాల మండలం కొడాలి గ్రామంలో బీఎస్పీ కార్యాలయంలో మాన్యశ్రీ కాన్షిరాం జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్రపటానికి బీఎస్పీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మద్దాల బాలయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు వంగలపాటి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు సిద్దెల పోతురాజు, చుట్టూరి వెంకటేశ్వరరావు, కాంద్రు దీనమ్మ, చుట్టూరి చంద్రలీల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు పంచాయతీ సచివాలయంలో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం ప్రతి గ్రామ పంచాయితీలో ఈ కార్యక్రమం జరపాలని గ్రామ ప్రజలందరూ పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని గోపు సత్యనారాయణ అన్నారు. సచివాలయంలో తడి చెత్త, పొడి చెత్త స్వయంగా శుభ్ర పరిచి ఈ కార్యక్రమం పై అవగాహన పెంపోం దించారు. ఈ ప్రోగ్రాంకి పంచాయతీ సెక్రటరీ వేంకటేశ్వర రావు, ఎ ఎన్ ఎమ్,ఆశా వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చెయ్యాలి



## ఎమ్మార్పీఎస్ నేతలు కృపాకర్ మాదిగ, పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ

**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టం చెయ్యడానికి జాప్యం చేస్తున్నందున మాదిగ, రెల్లి అనుబంధ కులాల ప్రజలు వర్గీకరణ ప్రకారం అడ్మిషన్లు పొందే అవకాశాలు లేకుండా, మరో విద్యా సంవత్సరం (2025 - 2026) కూడా నష్టపోయే ప్రమాదం ఏర్పడింది.. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ తన నివేదికను తేదీ 11/3/2025న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిందని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ, ఏపీ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యకుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నివేదిక ననుసరించి రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల చట్టం చెయ్యకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్నదని, ఇది సరైంది కాదన్నారు. సాంకేతిక కారణాలను, సమాచార లేమిని వంటి అంశాలను కారణాలను చూపి, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేయరాదని గత ఆగస్టు ఒకటో తేదీన సుప్రీమ్ కోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం తన తీర్పులో వెల్లడించిన అంశాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి గుర్తు చేస్తున్నామని, ఈ రాజీవ్ రంజన్ మిశ్రా కమీషన్ నివేదిక సమర్పించాక, మరలా కమీషన్ కాల పరిమితిని నెల రోజులు పొడిగించడం, ఈ నివేదిక పై ఐదుగురు మంత్రులతో మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించడం కానీ గమనిస్తే, వర్గీకరణ చట్టాన్ని చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చెయ్యడానికేనని స్పష్టమవుతున్నదని మేము భావిస్తున్నామన్నారు. నివేదికలోని అంశాల మంచీ చెడుల పరిశీలనార్థం రాజీవ్ రంజన్ మిశ్రా కమీషన్ నివేదికను సంబంధిత ఎస్సీ కులాల ప్రజలు, సంఘాలూ, నాయకులు, విద్యావంతులు, ప్రతినిధులకు బహిరంగపరచాలని ఈ సందర్భంగా మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, 2018 లో గజెట్లో ప్రచురింపబడి, ఇప్పటికి తాజావైన 2011 నాటి భారత జనాభా గణాంకాలననుసరించి, ఎస్సీ జనాభాను రాజీవ్ రంజన్ మిశ్రా కమీషన్ పరిగణన లోకి తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర కమీషన్ కూడా ఇదే పద్ధతి అనుసరించిందని కూడా మిశ్రా కమీషన్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా మేము గుర్తు చేస్తున్నామని, మరీ ముఖ్యంగా, ఎస్సీ జనాభాను జిల్లా యూనిట్ గా తీసుకోరాదన్నారు. ఎస్సీ జనాభాను రాష్ట్రాన్ని మాత్రమే యూనిట్ ప్రాతిపదికగా తీసుకోవాలని, ఇలా పరిగణిస్తేనే, ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన మాదిగ, రెల్లి అనుబంధ కులాల వారికి, ఇతర ఎస్సీ చిన్న కులాల వారికి ఉద్యోగ నియామకాల్లో న్యాయం జరుగుతుందని, మిశ్రా కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం గమనించాలని మేము ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు జాప్యం చేస్తున్న కూటమి రాష్ట్ర ప్రభుత్వంతో, వర్గీకరణ వ్యతిరేకుల ప్రయోజనాలతో రాజీపడి, మౌనం వహిస్తున్న మంద కృష్ణ వైఖరిని ఈ సందర్భంగా మేము ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణ చట్టం చెయ్యడానికి ముఖ్యమంత్రి చొరవ తీసుకొని మాదిగ, రెల్లి అనుబంధ కులాల వారికి రానున్న 2025-26 విద్యా సంవత్సరంలోనే అడ్మిషన్లలో న్యాయం జరిగేలా, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో సత్వర న్యాయం జరపాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తాము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# మనిషి చేసే చిన్న తప్పు.. మనుగడకే పెద్ద ముప్పు





(మొదటిపేజీ తరువాయి)

ఓ చిరు ప్రయత్నం భావి తరాలకు బంగారు భవిష్యత్తుకు నాంది అని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. స్వచ్ఛాంధ్ర, హరితాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమం శనివారం ఇబ్రహీంపట్నం మండలం, జూపూడిలో జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. తొలుత చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్టు తయారీ, విక్రయాల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా మనం ఈరోజు చేసుకునే సంకల్పం భావితరాలకు, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మనం ఒకరికి చెడుచేస్తే మనకూ చెడు జరుగుతుందని నమ్ముతాం.. మరి విచ్చలవిడిగా ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తూ చేసే చెడు తప్పకుండా మనకు చెడు చేస్తుందన్నారు. మైక్రో ప్లాస్టిక్స్ రక్తంలో చేరి కేన్సర్ వంటి రోగాలకు కారణమవుతున్నాయని అధ్యయనాల్లో వెల్లడైందని.. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిషేధం అనే ఓ బృహత్తర కార్యక్రమం విజయవంతంగా అమలుచేయడంలో మహిళలతో పాటు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అగ్రికల్చర్ సైంటిస్ట్ అయిన కలెక్టర్ లక్ష్మీశ.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం దుష్పరిణామాలను చాలా బాగా వివరించారని పేర్కొన్నారు. వీటి భావాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ మంచి ఆలోచనతో పర్యావరణ హిత సమాజం దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

### మన ప్రవర్తనలో మార్పు రావాలి : కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని.. ఈ నెల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రధాన అంశంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, పారిశ్రామిక యూనిట్లు, పాఠశాలలు, కాలేజీలు, బస్టాండ్లు, మార్కెట్‌యార్డులు, ప్రభుత్వ కార్యాలయాలు.. ఇలా ప్రతిచోటా స్వచ్ఛతా పరిమళాలు వెల్లివిరియాలని.. స్వచ్ఛత ఔన్నత్యాన్ని చాటిచెప్పడంతో పాటు సింగిల్ యూజి ప్లాస్టిక్‌ను వినియోగించకుండా పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు వంటివి నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్లాస్టిక్ అనేది భూమిలో కనీసం 400 ఏళ్లపాటు అలానే ఉండిపోయి ఆపై మైక్రో ప్లాస్టిక్స్‌గా మారి వివిధ మార్గాల ద్వారా మన శరీరంలో చేరి ఆరోగ్యాన్ని ఛిద్రం చేస్తుందన్నారు. అందువల్ల క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు వంటి వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ఉదాహరణకు చికెన్ దుకాణానికి వెళ్లినప్పుడు పాలిథిన్ సంచుల్లో కాకుండా మనమే బాక్సు తీసుకెళ్లి చికెన్ తెచ్చుకునే క్రమశిక్షణ ఓ పెద్ద మార్పునకు దోహదం చేస్తుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా మన ప్రవర్తనలో మార్పురావాలని పేర్కొన్నారు.

### ఉద్యమంగా ముందుకుతీసుకెళ్దాం : శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా, వినియోగించనీయకుండా ఓ ఉద్యమంగా ముందుకు తీసుకెళ్దామని.. మరో మంచి కార్యక్రమం జూపూడి నుంచి ప్రారంభం కావడం ఆనందంగా ఉందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. గతంలో ప్లాస్టిక్ భూతం లేదని.. ఇప్పుడు అది మనల్ని చుట్టుముట్టేస్తోందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ వినియోగంపై గట్టి నియంత్రణకు ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై కృషిచేయనున్నట్లు తెలిపారు. మనం ఇప్పుడు మేలుకోకుంటే మన భావితరాలకు పెద్ద ముప్పు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో భాగంగా సీసీఎల్ఏ, కలెక్టర్, శాసనసభ్యులు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్లాప్ మిత్రాలను సత్కరించారు. ఈ రోజు నుంచి గ్రామంలో ఎలాంటి సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వస్తువూ వినియోగించం అని గ్రామసభలో తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో నా వంతు కృషిచేస్తానని ప్రమాణం చేస్తున్నాను.. అంటూ కలెక్టర్ లక్ష్మీశ కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు, గ్రామ ప్రజలతో కలిసి స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. ఓ జనరల్ స్టోర్‌కు వెళ్లి స్టోర్ యజమానికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ వస్తువుల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. పాలిథిన్ సంచులు ఉపయోగించకుండా క్లాత్ బ్యాగులు, నార బ్యాగులు వంటి పర్యావరణహిత సంచులను ఉపయోగించేలా ప్రోత్సహించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, సర్పంచ్ కె.దేవమాత, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



## ప్రజారోగ్యాన్ని నిర్వీర్యం చేయడం బాధాకరం

**పామర్రు మార్చి 15 మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం విచారకరమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు. పామర్రు లోని సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ తొలి సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ గా ఉన్న ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆసుపత్రిలో కనీస అవసరాలు తీర్చేందుకు అవసరమైన బిల్లులను కూడా చెల్లించకపోవడం వారి నిర్లక్ష్యానికి గుర్తుగా ఉందన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయకపోగా కనీసం తాగునీరు, విద్యుత్ సౌకర్యం వంటివి కూడా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చేస్తాడని తగు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు కనీస అవసరాలుగా ఉన్న విద్య, వైద్యం పట్ల కూడా గత పాలకులు నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరమన్నారు. ప్రజలు విషయాలను గుర్తించే తమను ఎన్నుకున్నారని తాము మంచి ప్రభుత్వంగా ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. ప్రస్తుతం సామాజిక ఆరోగ్య కేంద్రంగా ఉన్నతి పొందిన ఈ ఆసుపత్రి సంవత్సరంన్నర గడిచిన నేటి వరకు ఎటువంటి మౌలిక వసతులు కల్పించలేదని, సిబ్బందిని మాత్రం పూర్తిస్థాయిలో నియమించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కనీస వసతులు లేకుంటే వైద్యులు ఏ విధంగా పనిచేస్తారని ఆయన ప్రశ్నించారు. ముందుగా మాట్లాడిన కమిటీ కన్వీనర్ డాక్టర్ సుదేష్ కుమార్ ఆస్పత్రిలో ఉన్న పరిస్థితులను సమావేశంలో వివరించారు. 31 మంది సిబ్బంది ఉన్నప్పటికీ 30 పడకల ఆస్పత్రిలో ప్రస్తుతం నాలుగు పడకలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. భౌతిక వసతులు సమకూర్చాల్సిన అవసరం ఉందని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నిటిపై స్పందించిన ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రజారోగ్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రానున్న కాలంలో ఈ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు తగువిధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ కార్యక్రమం తమ ఆసుపత్రిలో ప్రారంభించగా అందుకు అవసరమైన పరికరాలు పూర్తిస్థాయిలో లేవని డాక్టర్ సుధేష్ కుమార్ తెలిపారు. ఆసుపత్రి లో సౌకర్యాల ఏర్పాటుకు సుమారు 5 లక్షల రూపాయలు నిధులు ఉన్నాయని తెలపగా వాటితో ఆయుష్మాన్ భవ కార్యక్రమానికి సంబంధించి ఐదు కంప్యూటర్లు, మూడు ప్రింటర్లు,ఇతర సామాగ్రి అలాగే ఫ్రిడ్జ్, ఫర్నిచర్, వాటర్ ట్యాంకులు ఏర్పాటు, భవనానికి అవసరమైన తలుపులు, విద్యుత్ దీపాలు ఏర్పాటుకు ఈ నిధులు ఖర్చు చేసేందుకు సమావేశంలో తీర్మానించారు. కాగా 2019 సంవత్సరం నుండి 23 సంవత్సరం వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న సమయంలో అధికారిగా ఉన్న డాక్టర్ పి సుధారాణి దాదాపు 2లక్షల 80వేల రూపాయలు తాను సొంతంగా ఖర్చు చేసినట్లు సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన ఆ నిధులు మంజూరుకు తగు కృషిచేసి త్వరలో అందించేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధారాణి లతోపాటు నూతన సభ్యులుగా నియమితులైన పానుగంటి సాయి సందీప్, అయోధ్య హరిబాబు, కూనపురెడ్డి భవాని, ఎండిఓ జ్యోతి, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డీఇఇ సత్యనారాయణ, ఏఈలు పి. రామకృష్ణ, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభించిన శ్రీ విఘ్నేశ్వర, వీరమ్మతల్లి మహోత్సవాలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం, మామిడికోళ్ళ గ్రామంలో మార్చి 17 న జరుగనున్న శ్రీ విఘ్నేశ్వర, శ్రీ వీరమ్మ తల్లి అమ్మవార్ల నూతన ఆలయ శిఖర ప్రతిష్టా మహోత్సవాలు శనివారం ప్రారంభమైనవి. ఈ సందర్భంగా శనివారం బ్రహ్మశ్రీ పాలపర్తి ప్రేమ్ చంద్ శర్మ ఆచార్యత్వంలో, బ్రహ్మశ్రీ సోమరాజుపల్లి ఈశ్వర నాగకుమార శర్మ బ్రహ్మత్వంలో శ్రీ విఘ్నేశ్వర, వీరమ్మ తల్లి అమ్మవార్లకు గోపూజ, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, గపుణ్యాహవాచనతో ప్రత్యక పూజలు జరిపారు. అనంతరం మహోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేసారు.

# దేవినేని అవినాష్ అంటేనే పట్టుదలకు ప్రతిరూపం




**నేటి యుతకు ఆయనే ఆదర్శం**

**22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి**

**ఘనంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అవినాష్ అవినాష్ పుట్టిన రోజు వేడుకలు**

**కృష్ణలంక, మేజర్ న్యూస్:** దేవినేని అవినాష్ అంటేనే పట్టుదలకు ప్రతిరూపమని 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి అన్నారు. ఆదివారం వైఎస్సార్సీపీ ఎన్.టి.ఆర్ జిల్లా అధ్యక్షులు, విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్ పుట్టినరోజు సందర్భంగా గుణదల కార్యాలయంలో 22వ డివిజన్ నాయకులతో కలిసి కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి కేకు కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి మాట్లాడుతూ నేటి యుతకు దేవినేని అవినాషే ఆదర్శమని, సేవచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరికి అవినాష్ మార్గదర్శిగా నిలిచారన్నారు.

పేదలకు సేవ చేయడంలో ఆయనెప్పుడు ముం దుంటారని, సాయంమని వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన అండగా నిలిచారని అన్నారు. ఆయన నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలను ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలి




**రమేష్ ఆసుపత్రి రోడ్డులో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

**విజయవాడ, మేజర్ న్యూస్:** వేసవి కాలంలో అవకాశం ఉన్న ప్రాంతాల్లో దాతలు చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. కూలింగ్ వాటర్ క్యాన్స్‌తో పటమట ఏరియాలోని 12 ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసువారికి, ప్రజలకు యలమంచలి యలమందరావు ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని రమేష్ ఆసుపత్రి రోడ్డులో ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర దనేకుల యలమందరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే రమేష్ ఆసుపత్రి రోడ్డులోని ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దనేకుల యలమందరావును అభినందించారు. రెండు నెలల పాటు ఈ చలివేంద్రాన్ని నిర్వహిస్తారన్నారు. దాతలు అవకాశం ఉన్న చోట చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలన్నారు. పటమట ఏరియాలో ట్రాఫిక్ రద్దీగా ఉండే 12 ట్రాఫిక్ జంక్షన్ల దగ్గర ఈ విధంగా కూలింగ్ వాటర్‌తో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన దనేకుల ఎనమందల రావు మాట్లాడుతూ నిత్యం ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రజలతో పాటుగా రోడ్లపై విధులు నిర్వహించే పోలీసులు సైతం దాహార్తితో ఇబ్బందులు పడుతుంటారని, వారందరికీ ఉపయోగకరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నగర ప్రజలందరూ ఈ చలివేంద్రాలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

అసిస్టెంట్ డెప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రజలతో పాటుగా పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే విధంగా కూలింగ్ వాటర్ క్యాన్స్‌తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, నాయకులు పాతూరు సాంబశివరావు, పోతినీడు సీతారామయ్య, నారాయణరావు, గద్దె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

**ప్రముఖ అడ్వకేట్ జోనబోయిన**



**జగ్గయ్యపేట మార్చి 15 మేజర్ న్యూస్ :** యువత ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని సీనియర్ అడ్వకేట్ జె.శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్, జగ్గయ్యపేట కన్స్యూ మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగా హన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ జిల్లా వినియో గదారుల రక్షణ మండలి సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన యువతను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. వినియోగ దారుల రక్షణ చట్టం దాని సవరణలపై అవగా హన కలుగజేశారు. వినియోగదారులకు హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని తెలిపారు. సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కుల గురించి తెలుసుకొని నాణ్యమైన ఉత్పత్తులు, సేవలను డిమాండ్ చేయవలసిన అవసరాన్ని విశదీకరించారు. అడ్వకేట్ డి కరుణాకర్ ఆన్లైన్ మార్కెటింగ్ పై అవగాహన కలుగ చేశారు. విశ్వ భారతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జె.తిరుపతిరావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో విశ్వ భారతి సిబ్బంది, ట్రస్ట్ సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## వల్లూరుపాలెంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తోట్లవల్లూరు మార్చి 15 మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెంలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావులు ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ నాయకులు మక్కెన సుబ్రహ్మణ్యం, వాడపల్లి నజీర్, యండూరి గోపి, గంగిశెట్టి సుబ్రహ్మణ్యం, సాంబయ్య, పంచుమర్తి మహేష్ కుమార్, కాకర్ల సాయి కృష్ణ, గోకుల్ స్వరాజ్, పీక్కిన్ని గోపి, తిరుమలరావు, కరీముల్లా, తెలుగుదేశం గ్రామ సెక్రటరీ దూపాటి వాసు, బీసీ సెల్ నాయకుడు ఏమినేని వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు చిట్టిబొమ్మ వెంకట శివరావు, అంకెం నరసింహారావు, బడుగు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో ప్రజల అభిప్రాయాలు తీసుకోండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్లో ప్రజల అభిప్రాయాలు కచ్చితంగా తీసుకోవాలని వీఎంసీ సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం గాంధీజి మహిళ కళాశాల వద్దగల అన్న క్యాంటీన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గాంధీజి మహిళా కళాశాలలో గల అన్న క్యాంటీన్లో క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి అభిప్రాయాన్ని సేకరించే ప్రక్రియను పరిశీలించారు, నగర పరిధిలోగల అన్న క్యాంటీన్లలో నోడల్ ఆఫీసర్లు ప్రజల అభిప్రాయాలను తీసుకొని దానికి అనుగుణంగా అన్న క్యాంటీన్ నిర్వహణపై మెరుగైన సేవలు అందించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## వైభవంగా శ్రీవారి గరుడసేవ



**నందిగామ, మార్చి 15, మేజర్ న్యూస్ :** మండలంలోని పల్లగిరి గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పాల్గున పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీదేవి భూదేవి సహిత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి మొలవర్లకు పంచామృత అభిషేకాలు అష్టోత్తర సహస్ర నామ పూజలు, అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు పరాశరం పవన్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రాచారణ, హరినామ స్మరణతో శ్రీవారి గరుడ సేవ అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో అన్న ప్రసాద వితరణ జరిగింది.

## శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వసంత వేణుగోపాలస్వామి వార్ల గ్రామోత్సవం



**కంచికచర్ల మార్చి 15 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామంలో పాల్గుణ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీ వసంత వేణుగోపాల స్వామి, శ్రీ రుక్మిణి సత్యభామలకు శాంతి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. కళ్యాణోత్సవం జరుపుకున్న స్వామి వార్లను శనివారం ఉదయం గ్రామ వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారికి గ్రామ ప్రజలు నిండు నీళ్ల బిందెలతో వారపోసి హారతులు ఇచ్చి ప్రసాదాలు సమర్పించారు. స్వామివారి కృపా, కరుణ, కటాక్షములకు పాత్రులు అయ్యారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఎక్సైజ్ సీఐ అశ్రపున్నిస బేగం**



**కంచికచర్ల మార్చి 15 మేజర్ న్యూస్ :** ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలను పెంచాలని ఎక్సైజ్ సి ఐ అశ్రపున్నిసా బేగం తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు. రోడ్డు ప్రక్కన ఉన్న ప్లాస్టిక్ వ్యర్ధాలను స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999